జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 16 | సెప్టెంబర్ | 2025 ♦ పేజీలు : 5

# రైతులను మోసగిస్తే సహించను..

- రైతులు కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తాను




**సత్తుపల్లి, సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి):** వరుణ్ ఆగ్రా టెక్ కంపెనీ నకిలీ విత్తనాలను రైతులకు అమ్మి రైతులను మోసగించిన వరుణ్ ఆగ్రో టెక్ కంపెనీ పై కఠినమైన చర్యలు తీసుకుంటానని సత్తుపల్లి శాసన సభ్యురాలు

మిగతా 2 లో...





# గ్రామపాలనాధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి
- కలెక్టరేట్ నందు గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్ లు అందజేసిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్,నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్ లను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయిం చి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు, పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని,నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. సోమవారం నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి,కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నూతన గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు.వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ,డిపిఓ,డి.ఎం.హెచ్.ఓ,వివిధ శాఖల వద్ద పత్రికలలో

మిగతా 2 లో...

# ఎస్.ఐ.ఆర్. నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్.ఐ.ఆర్. నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల

మిగతా 2 లో...

# గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యల పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- హైవే నిర్మాణ పనులను రైతులు అడ్డుకోవద్దు
- గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సత్తుపల్లి ఎమ్మెల్యేతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




2 లో...

# గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యల పరిష్కారానికి కృషి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సంబంధిత వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే సూచనల మేరకు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హై వే కు సంబంధించి రైతుల సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని, జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్



రోడ్డు డిమాండ్ ను జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని, హైవే వద్ద ఉన్న డ్రెయిన్స్ సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.భూ సేకరణ సంబంధించి రేట్ ను తన పరిధి మేరకు ఆర్బిట్రేషన్ లో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు అన్యాయం చేయాలని ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, జాతీయ రహదారి రావడం వల్ల మన భూముల విలువ పెరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను ధర్నాలతో అడ్డుకోవద్దని కలెక్టర్ కోరారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల మేరకు న్యాయం చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ★ సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉన్న 40 కి.మీ. కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కు తప్పనిసరిగా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు.గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి,సర్వీస్ రోడ్డు ఉండాలని, లేని పక్షంలో రైతులకు చాలా ఇబ్బందులు వస్తాయని,వరదల సమయంలో నీరు పొలాలకు వెళ్లడం వల్ల ఆర్థికంగా కూడా రైతులు నష్టపోతారని, వీరికి తగిన న్యాయం చేయాలని అన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు వేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా చేయాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో రోడ్ల విధ్వంసం జరిగిందని అక్కడ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ వల్ల రైతులకు వ్యవసాయం చేయడం సాధ్యం కావడం లేదని, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని అన్నారు. హైవే నిర్మాణ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సర్వీస్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి...)

చ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని,వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం,కొండకొడిమ,ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని,ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృథా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్స్ డైలీ వేజ్,కాంటింజెంట్,పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని,తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసగిస్తే సహించను ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. వేంసూర్ మండల పరిధిలోని కందుకూరు, భరిణపాడు గ్రామంలో సుమారు మూడు 3వేల ఎకరాల రైతులకు 2782 నెంబర్ గల వరి విత్తనాలు విక్రయించటం ద్వారా పంట పండగ తీవ్రంగా నష్టపోయారు. విషయం తెలుసుకున్న సోమవారం ఆమె పంట పొలాలు అన్నిటిని తెలుసుకొని, నేరుగా రైతులతో మాట్లాడుతూ,ఎట్టి పరిస్థితుల్లో మీకు అన్యాయం జరగదు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, ఆగ్రో కంపెనీ పై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని, అమ్మిన వారి పైన కఠినంగా చర్యలు ఉంటాయని, రైతులను మోసగిస్తే సహించను, రైతులకు ధైర్యాన్ని అందించారు. నష్టపరిహార నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నకిలీ విత్తనాలు తయారు చేసినా, అమ్మినా, ప్రభుత్వ వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,తాసిల్దార్, ఎంపీడీవో,ఏవో,ఏఈఓ లతో పాటు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వెంకటప్పా రెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి వెంకటేశ్వర రెడ్డి,నాని, రైతులు,నాయకులు మహిళలు ఉన్నారు.

## ఆదివాసి బిడ్డకు అరుదైన గౌరవం.

- గోల్డ్ మెడల్ ప్రకటించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ.



**కారేపల్లి,సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని తొడిదల గూడెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన పేదింటి ఆడబిడ్డ ఎట్టి ప్రియకు అరుదైన గౌరవం దక్కింది. బీఈడీలో యూనివర్సిటీ స్థాయి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకుగాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రియకు గోల్డ్ మెడల్ అవార్డును ప్రకటించింది.మారుమూల గిరిజన గ్రామ ఆదివాసి కుటుంబంలో జన్మించిన ప్రియ తండ్రి ఎట్టి రమణ చిన్న తనలోనే మృతి చెందారు. అప్పటి నుండి ఆమె తల్లి ఎట్టి కోటేశ్వరి కూలి పని చేసుకుంటూ ప్రియను చదివించింది.ప్రియ ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇల్లందు సింగరేణి కాలరీస్ పాఠశాలలో, 9,10 తరగతులు గుండాల మండలం కాంచనపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో, ఇంటర్ ఇల్లెందులోని గిరిజన గురుకుల కళాశాలలో, డిగ్రీ ఖమ్మం జిల్లా తనికెళ్లలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో, బీఈడీ నల్గొండలోని డీవీఎం కళాశాలలో (కౌన్సిలింగ్ ద్వారా ప్రభుత్వ కోటాలో), పోస్ట్ గ్రాడ్యుయేట్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్ (హన్మకొండ) లో అభ్యసించింది.పేద గిరిజన ఆదివాసి బిడ్డ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బంగారు పతకం సాధించడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు ప్రియను అభినందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన షేక్ గౌసుద్దీన్



**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్ కు చెందిన తురక సర్వేశ్వరరావు అనారోగ్యంతో గత వారం క్రితం మృతి చెందారు. ఆయన దశదిన కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు ఎస్కే గౌసిద్దీన్ తురక సర్వేశ్వర రావు దశదిన కార్యక్రమ నిమిత్తము వారి కుటుంబానికి రూ 5000లు, 50 కిలోల బియ్యంను బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతగా అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తురక సర్వే రావు మృతి చెందడంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు . బాధితులకు అండగా నేనున్నానంటూ వారి కుటుంబానికి ఆ దేవుడు ఓదార్పు, మనో ధైర్యం కల్పించాలని అన్నారు. ఆర్థిక చేయూతనందించినందుకు ఎస్కే గౌసిద్దీన్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, తురక రాంబాబు, తురక నారాయణ, తురక రవి, తురక కోటి, శ్రీనివాసరావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణలకు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్.ఐ.ఆర్.చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్.చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 2002 ఎస్.ఐ.ఆర్. తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ.రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ,అధికారులు, పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి.



**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, అటువంటి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని సింగరేణి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు అన్నారు.సింగరేణి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు.ఇటీవల కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావు,కెమెరామెన్ నాగరాజు,లైవ్ టెక్నీషియన్ లపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు.జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక శివాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఏపూరి లక్ష్మీనారాయణ,కొండపల్లి వెంకటేశ్వర్లు,అనంతారపు వెంకటాచారి,పాలిక శ్రీనివాస్,తెల్ల శ్రీనివాసరావు,భూక్యా బాలు నాయక్,పగడాల నాగేశ్వరరావు,బాదావత్ రాము నాయక్,కందుల ప్రసాద్, జంగా నరేష్,కేతిమల్ల సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఫలాలు అందకపోతే ప్రజలు తిరగబడతారు

- పొరుగు దేశాలు నేర్పే పాఠం ఇదే!
- రాజ్యాంగం గొప్పదైతేనే చాలదు,ప్రజల సంతృప్తి కీలకం
- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



**బోనకల్,సెప్టెంబర్15,(ప్రజాజ్యోతి):** రాజ్యాంగం బాగుండడమే కాదు దాని అమలు కూడా కీలకమని, ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలకుల పోకడలు ఉంటే తిరుగుబాటు తప్పదని పొరుగుదేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్ లలో జరుగుతున్న సంఘటనలు పాఠం నేర్పుతున్నాయని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండల రావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ అధ్యయనం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం మంచిదైతే సరిపోదని అమలు కూడా ముఖ్యమని పొరుగు దేశాల అనుభవం తెలుపుతోందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని గుర్తిస్తూనే ప్రజలు ఎందుకు తిరుగుబాట్లు చేస్తారో పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్పత్తి, పంపిణీ, వినిమయం సందర్భంగా ప్రజల మధ్య సంబంధాలు, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి పాలకులు ప్రయత్నాలు చేయకపోతే ఏ దేశంలోనైనా తిరుగుబాట్లు తప్పవని హెచ్చరించారు. భారత దేశంలో కార్పొరేటీకరణ, మతోన్మాదం, ప్రశ్నించే శక్తులపై నిర్బంధం, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం పరచడం వంటి రాజ్యాంగ విరుద్ధ ప్రయత్నాలు ముదిరితే దేశ మనుగడ ప్రమాదమేనన్నారు. ప్రకృతి వనరుల సద్వినియోగం, ప్రజల జీవన ప్రమాణాలు, శాస్త్రీయ దృక్పథంతో ఉత్పత్తి, పంపిణీ, వినిమయం జరగాలన్నారు. అవసరం కోసం ఉత్పత్తి, లాభం కోసం ఉత్పత్తి అనేది సమాజంలో అనేక అంశాలతో పాటు రాజ్యాంగంలో జరగాల్సిన సవరణలు ఏమిటన్నది కూడా సూచిస్తుందన్నారు. ప్రజలు చైతన్యం పెంచుకోకపోతే కార్పోరేట్, మతోన్మాద శక్తులు ఉన్న రాజ్యాంగ విలువలను కూడా ధ్వంసం చేస్తాయన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం, ఉత్పత్తి సంబంధాలు సక్రమంగా ఉండేలా సవరణలు చేసుకోవడం రెండూ కీలకమేనని తెలిపారు. ఈ స్టడీ సర్కిల్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, బూర్గుల అప్పచారి, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, జొన్నలగడ్డ సునీత, బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, చేపూరి వెంకటేశ్వర్లు, బొప్పాల అజయ్ కుమార్, బొప్పాల రమేష్, చలమల అజయ్, కుక్కల కోటేశ్వరరావు,కౌసాని సూర్య ప్రకాష్ రావు,పి స్వామి, ఎం విష్ణువర్ధన్,తేనె వెంకటేశ్వర్లు,నిమ్మల రామారావు,పెద్దప్రోలు కోటేశ్వరరావు,చింతలచెరువు పాపారావు,నల్లగొర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ సెమినార్ లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన త్రివేణి విద్యార్థి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగళూరు వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ 2025 లో త్రివేణి విద్యార్థి కే.వనిషారెడ్డి డిస్ట్రిక్ట్ సాయి లో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయింది.ఖమ్మం పట్టణంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం పొందిన వనిషారెడ్డిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ మండల్ విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ గారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామారావు, జీవశాస్త్ర జిల్లా రిసోర్స్ పర్సన్ టి మాధవరావు మరియు హాజరైన ఉపాధ్యాయులు మొదలగువారు అభినందించారు.త్రివేణి విద్యాసంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు చదువులోనే కాక జిల్లా, రాష్ట్ర ,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో,సైన్స్ కి సంబంధించిన కాంపిటీషన్స్ లో ప్రతిభ చాటుతున్నారని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు అండగా ఐ.ఎన్.టి.యు.సి

- సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రాంలో
- బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్



**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించే సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఎల్లప్పుడూ పనిచేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో సుమారు 25వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారన్నారు. సింగరేణి 136 సంవత్సరాల చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో , సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం రూ..5వేల రూపాయలు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఇప్పించామన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకొని యూనియన్ ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు పిట్ సెక్రటరీలు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు , వివిధ కమిటీ నాయకులు , ఉద్యోగులు,కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షించారు .ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు సరఫరా, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాన్నారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ నందు 287 మంది అభ్యర్థులకు ఓపెన్ ఎస్.ఎస్.సి.పరీక్షలు, రిక్కాబజార్ లోని జి.హెచ్.ఎస్. నందు 254 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని,సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని, ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని,విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి కె.రవిబాబు,తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి మంగపతి రావు,పోలీస్,మునిసిపల్, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఐక్యతకు మారుపేరుగా క్రమపద్ధతిలో వివాహాలను జరిపించాలి..

- వెంకటదుర్గ మ్యారేజ్ చైర్మన్ దుర్గా వాణి పిలుపు..



**తల్లాడ, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** సమాజంలో వివాహాలను క్రమ పద్ధతిలో జరిపించాలని వెంకట దుర్గా మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ చైర్మన్ దుర్గావాణి సూచించారు. సోమవారం శ్రీ వెంకట దుర్గా మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సత్తుపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ కలిసి ఐకమత్యంతో పని చేయాలనే బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరు హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీడియేటర్ అంటే ఒక యూనిటీగా ఉండి వారు సొంత సహకారాలతో నిర్మించుకున్న గుడ్ జాబ్ అని, క్రమ పద్ధతిలో వివాహాలు జరిపించాలని సూచించారు. మధ్యవర్తులు సమూహంగా, ప్రతి ఒక్కరూ వివాహం అనేది గొప్ప వరం అని భావించి శిక్షణ క్రమశిక్షణతో సమృద్ధిగా అందర్నీ కలుపుకొని ఒక యూనిటీగా నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం ప్రతినిధులు శేషగిరిరావు, సుధాకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**కారేపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి కి చెందిన తురక సర్వేశ్వరరావు (41) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. 2000,2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన మృతుడి స్నేహితుల బృందం సోమవారం మృతుని కుటుంబానికి చేయూత అందించారు. వాట్సాప్ వేదికగా స్నేహితులు తలా కొంత నగదు వేసుకొని మొత్తంగా వచ్చిన రూ.14,600 లు కుటుంబ సభ్యులకు అందించారు. చదువుకునే సమయంలో సర్వేశ్వరరావు స్నేహితులతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిట్టబోయిన శ్రీనివాసరావు, పెద్దమ్మ మల్లేష్, కేలోతు నరేష్, జూపల్లి వెంకటరమణ, షరీఫ్, జంగా మధు పాల్గొన్నారు.

## ఆంధ్రా నుంచి తెలంగాణకు యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



**కల్లూరు సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** ఆంధ్రాలో 600 రూ తెలంగాణలో అమ్మితే 1500 రూ లాభాపేక్షతో అనుమతి పత్రాలు లేకుండా రాత్రి వేళలో ఆంధ్ర నుంచి తెలంగాణలోకి యదేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతుంది.తేదీ 15-09-2025న ఉదయం సుమారు 08:00 కు నమ్మదగిన సమాచారం మేరకు ఎ పి నుండి ఎటువంటి అనుమతి లేకుండా కల్లూరు ఇసుక లోడతో వచ్చిన ఎపి-39-డబ్ల్యూ జి -5777 అను నెంబర్ గల ట్రిప్పర్ను సీజ్ చేసి డ్రైవర్ మడి పల్లి శ్రీనివాసరావు తండ్రి పేరు మైసయ్య వయస్సు 39 సంవత్సరాలు కులం: మాల వృత్తి డ్రైవర్, నివాసము: మొగులూరు గ్రామం కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మరియు ఓనర్ మూలగొల్ల సుబ్బారెడ్డి తండ్రి: సామి రెడ్డి, 38 సం, రెడ్డి, నివాసము: పరిటాల గ్రామం కంచికచర్ల మండలం ఎన్టీఆర్ జిల్లా, ఎ పి లను అదుపులోకి తీసుకుని విచారించగా ఆంధ్ర పర్మిషన్ తీసుకున్న ఆంధ్ర లో అమ్మితే టన్నుకు కేవలం600/-రూపాయలు మాత్రమే వస్తున్నాయని, ఆంధ్రాకి బార్డర్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని కల్లూరుకు తీసుకొని పొమ్మని, అచట అయితే టన్నుకి 1100-1500 రూ వస్తాయి కల్లూరు కు వచ్చినామణి చెప్పగాన, అనుమతిలేకుండా తెలంగాణ లోకి ప్రవేశించడం నేరము కాబట్టి అట్టి త్రిప్పర్ లారీ ఎపి-39-డబ్ల్యూ జి-5777 ని ఇసుక సుమారు 40 టన్నులు తోసహా సీజ్ చేశారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: కల్లూరు ఎస్సై హరిత.



**కల్లూరు సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** తూర్పులోకారం లో పేకాట రాయుళ్లలను పట్టుకున్న కల్లూరు ఎస్సై డి హరిత. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధి లోని తూర్పులోకారం శివారులో పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం మేరకు వెంటనే తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న జూదరులను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది 15.09.2025 మధ్యాహ్నం 3:00 గంటలకు కల్లూరు మండలం తూర్పులోకారం గ్రామ శివారులో పేకాట ఆడుతుండగా పోలీసులు రైడ్ చేసి 7 గురిని పట్టుకొని వారి వద్ద నగదు 51000/-మరియు నాలుగు బైకులు గుర్తించి జూదరులపై కేసు నమోదు చేశారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులకు నిరసనగా తహశీల్దార్ కు వినతి..

**తల్లాడ, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్):** మండల కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు అందరూ బ్లాక్ రిబ్బన్ తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీజి



విగ్రహం నుంచి ర్యాలీతో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు తల్లాడ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ సురేష్‌కుమార్ కి వినతి పత్రం అందించారు. జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై వార్తల రాస్తున్న సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఇటీవల కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను కవరేజ్ చేసేందుకు వెళ్లిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అక్రమ కేసులు పెట్టడం బాధాకరమని అన్నారు. వెంటనే వారిపై బనాయించిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని లేకపోతే భవిష్యత్తులో ఈ యొక్క నిరసన ఉధృతి స్థాయిలో ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ఎనలేని కృషి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు.మహిళల్ని రాజకీయంగా చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ నాయకత్వం 1952 లోనే కాంగ్రెస్ పార్టీకి మహిళా సెల్ ను ఏర్పాటు చేసిందని అన్నారు.1983 లో ముంబయి ఏఐసీసీ సమావేశంలో దీనికి పూర్తిస్థాయి స్వతంత్ర సమస్త హోగా ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అదే నేడు మహిళా కాంగ్రెస్ సంఘంగా ఏర్పాటు జరిగిందని తెలియజేశారు. ద్వారా మహిళలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్న మహిళల పేరు మీదనే అమలు చేయడం మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవ మర్యాదలు ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు.మహిళా సెల్ గా ఏర్పడిన మహిళా కాంగ్రెస్ 1984 లో ముంబై లో బెంగుళూరు లో జరిగిన జాతీయ మహాసభలో ఒక ఫ్రాంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో విస్తరించిందని తెలిపారు.అందుకే సెప్టెంబర్ 15న మహిళ కాంగ్రెస్ ఫౌండేషన్ డే గా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరంతో మహిళా కాంగ్రెస్ ఏర్పడి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దేవత్ దివ్య,రమా,దామా స్వరూప,బిక్కసాని స్వరూప, ఏలూరి రజని,ఊరు కొండ చంద్రిక,బలుసు లక్ష్మీ, నీలవేణి, భవానీ, నసీమా, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన
- భారీగా హాజరైన విలేకరులు
- మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు,కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.కావాలని,దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు.ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు,కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య,ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్,జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్,కలవకొలను హరీష్,మందటి వెంకటరమణ,మందుల ఉపేందర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్వివి జిల్లా ఇన్చార్జి ఉదయ్,శేఖర్,టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, సంతోష్, కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు,వెంకట కృష్ణ,జీవన్ రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్,మహేందర్, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు,జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్,నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు శ్రీధర్, నారాయణ,సత్యనారాయణ,వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు, ప్రజా జ్యోతి పత్రిక జిల్లా బ్యూరో అంతోటి శ్రీనివాస్ మండల విలేకరులు పురేటి శ్రీనివాస్, జీనుగు వెంకటరత్నం,దుబ్బాక శ్రీనివాస్,పోయిన బోయిన శ్రీను కొత్తపల్లి నాగబాబు, బిక్షం, నంద్యాల ఎలమంచిరావు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి

- పరిపాలనాధికారులతో తహసిల్దార్ లూథర్ విల్సన్
- గ్రామపంచాయతీలు 40
- పరిపాలనాధికారులు 15 మంది.



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :** నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామ పరిపాలన అధికారులు అంకితభావంతో పనిచేయాలని మండల తహసిల్దార్ లూథర్ విల్సన్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గ్రామ పరిపాలన అధికారుల పాలన మొదలైనట్లుగా కనిపిస్తుంది. తిరుమలాయపాలెం మండలంలో సోమవారం తహసిల్దార్ కు 15 మంది గ్రామ పరిపాలన అధికారులు రిపోర్టు చేయడం జరిగింది. తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీలు ఉండగా 40 గ్రామపంచాయతీలోగాను 15 మంది గ్రామ పరిపాలన అధికారులు రిపోర్ట్ చేసినట్లుగా రేపటినుండి క్లస్టర్ల వారిగా వీరు విధులు నిర్వహించవలసి ఉన్నది. బొడ్డు నరేందర్, కనకం భూపతిరావు హస్నాబాద్, బానోత్ రవికుమార్ బచ్చోడు, గుండ్ల రమేష్ బీరోలు, ముజాహిద్ పురం, ఎస్కే అన్వర్ పాషా తిరుమలాయపాలెం, రాజారం, షేక్ నాగుల్ మీరా తెట్టెలపాడు, తురక వీరభద్రం మేడిదేపల్లి, షేక్ నన్నే సాహెబ్ జల్లెపల్లి 2, వ షేక్ నన్నే సాహెబ్ పిండిప్రోలు, వాంకుడోత్ ధర్మ పాతర్లపాడు, భూక్య జమ్మూ మహమ్మదాపురం మోద్ నూర్ ఉన్నిసా ఈ 15 మంది గ్రామ పరిపాలన అధికారులు ఈరోజు విధులలో చేరుతున్నట్లుగా తిరుమలాయపాలెం మండల తాసిల్దార్ ఆఫీస్ లో రిపోర్ట్ చేసి జీపీవోలు తహసిల్దార్ లూథర్ విల్సన్ కు మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్, లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి వసతికి కూడా నోచుకోని గ్రామం

- మంచినీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో మహిళలు నిరసన



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో రెండు నెలల నుండి మంచినీటి కరువు ఏర్పడడంతో మంచి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కాకరవాయి లో భారీ ఎత్తున మహిళలు గ్రామపంచాయతీ ఎదుట బిందెలతో నిరసన. తెలుపుతూ కాకరవాయి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం కాకరవాయి గ్రామ ప్రజలు ముట్టడించారు ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు కొత్తపల్లి వెంకన్న మాట్లాడుతూ వర్షాకాలంలోనే మంచినీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కాకర గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స

- త్రివేణి విద్యార్థిని కావ్య



**సత్తుపల్లి సెప్టెంబర్15(ప్రజా జ్యోతి)** స్థానిక గుడిపాడు రోడ్ లోని త్రివేణి పాఠశలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని వై. కావ్య పుల్లారావు,శాంతి గార్ల కుమార్తె, కెమిస్ట్రీ లోని 118 మూలకాలను, వేమన పద్యాలను, ఆసియా ఖండంలోని దేశాలు వాటి కరెన్సీలను అతి తక్కువ సమయంలో చెప్పడం ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సాధించడం ద్వారా విశిష్ట రికార్డు సాధించింది. తన ప్రతిభ, కృషి, పట్టుదలతో ఈ ఘనతను అందుకోవడం పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణమైంది . ఈ సందర్భంగా ప్రైవేణి పాఠశాల ప్రిన్సిపాల్ యమ్.సరిత మాట్లాడుతూ కావ్య సాధించిన ఈ ఘనతను అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో రికార్డులు నెలకొల్పాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము అన్నారు. ఈ విజయానికి సహాయపడిన కెమిస్ట్రీ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ని అభినందించారు . కావ్య విజం పై త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి , CRO కాట్రు మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్. M. సరిత, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, కాంపస్ ఇంచార్జి వంశీ , అకడమిక్ ఇంచార్జి K.పవన్ కుమార్ , ఉపాధ్యాయ బృందం పాల్గొని కావ్యని అభినందించారు

# దశదినకర్మకు హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి, కోట రాంబాబు



**బోనకల్,సెప్టెంబర్ 15,(ప్రజాజ్యోతి):** మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్ తండ్రి ఇటీవలె అకాల మరణం పొందగా ఆయన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు.ఆయన మృతికి గల వివరాల అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, భూక్య సైదా నాయక్,భాగం నాగేశ్వరరావు,గొడుగు కృష్ణ, బంధం తిరుపతిరావు, గణపవరపు వెంకటేశ్వర్లు, షేక్ జానీ, అరోన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్

- మండల పరిషత్ కార్యాలయం ముందు దివ్యాంగులు ధర్నా



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో దివ్యాంగులు నినాదాలు చేస్తూ పెన్షన్ పెంపు కోసం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించి, దివ్యాంగులకు పెన్షన్‌ను వాగ్దానం చేసినట్లే రూ.4000 నుంచి రూ.6000కు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు, వితంతువులకు, ఇతర పెన్షన్ దారులకు రూ.2000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.4000 నుంచి రూ.6000 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 22 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలుగా పెన్షన్‌ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పెన్షన్ పెంచకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు అజ్మీర భారతి, మండల మహిళా అధ్యక్షురాలు. షేక్ సైదాబీ, ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి , బాలయ్య జిల్లాలోని వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన వృద్ధులు వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, పింఛన్ దారులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాజీ వెంకన్న, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నవాబు, రజాకార్ల ను తరిమి కొట్టిన ఘనత కమ్యూనిస్టలది

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు.

**నేలకొండపల్లి:సెప్టెంబర్.15( ప్రజా జ్యోతి )** తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం,రజాకార్ల ను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీది అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం నేలకొండపల్లి సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రము లోని అమరజీవి కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడారు.... నిజాం నవాబు, రజాకార్ల ను, జమీందార్లు లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అన్నారు.రావి నారాయణ రెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి,మగ్దూం మోహినోదన్ పిలుపు తో ప్రజాలంతా నిజాం కు వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర నేటి తరం విద్యార్థులకు తెలియజేసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆనాడు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య ను పట్టిస్తే 10000 రూపాయల ను బహుమతి గా ఇస్తామని నిజాం ప్రభుత్వం ప్రకటించింది అని గుర్తు చేశారు. రజాకార్ల కు వ్యతిరేకంగా



పోరాడి తెలంగాణ సాయుధ పోరాటం లో తన వంతు పాత్రను పోషించిన గొప్ప నాయకుడు కర్నాటి అని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం లో క్రియాశీలక పాత్ర ను పోషించిన ఘనత కర్నాటి కృష్ణయ్య ది అని తెలిపారు. అయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు,వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు,మండల కౌన్సిల్ సభ్యులు చావ గణపతి రావు, ఆలేటి మహేష్, తమ్మిశెట్టి మమత, కుంచం బిక్షం, బాలిన కృష్ణంరాజు, కాశబోయిన అయోధ్య, అబ్దుల్ సత్తార్, రావెల కృష్ణయ్య, వల్లాల కృష్ణ, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, అనంత పుల్లయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, చిలువేరు రేణుబాబు, కనకబండి కృష్ణయ్య, చెన్నబోయిన మల్లయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.